# బుద్ధవచనం



బోధచైతన్య

# బుద్ధవచనం

బోధచైతన్య

ప్రచురణ:
**ధర్మదీపం ఫౌండేషన్**
హైదరాబాద్ స్టడీ సర్కిల్
దోమలగూడ–ఇందిరాపార్క్ క్రాస్ రోడ్స్
హైదరాబాద్–500 029
ఫోన్: 040–27635654

# Buddha Vachanam

by

Bodha Chaitanya

© **Dharmadeepam Foundation**

*First Edition* : **November, 2013**

*Publication No* : **27**

*Copies* : **1500**

*Price* : **₹ 200/-**

***For Copies:***

Arts & Letters
Hyderabad-500 029.
Ph: 040-27635654.

***DTP:***

G. Sadasivaiah
Sri Maruthi Graphics
Amanduru Village
Yerpedu Mandal
Chittore District-517619
Cell: 9949298724

***Printed at:***

Kala Jyothi Process Pvt. Ltd
1-1-60/5, RTC 'X' Roads,
Musheerabad, Hyderabad-500 020.
Ph: 040-27645536.

నమో తస్స భగవతో అరహతో సమ్మాసంబుద్ధస్స

# అనువాదకుని మాట

సుమారు తొంభైఏండ్ల క్రితం ఆంగ్లంలో Some sayings of Buddha translated by F.L. Woodward పేరున ఒక సంకలనగ్రంథం (compilation) ప్రచురితమయ్యింది., ఈ ఆంగ్లగ్రంథాన్ని నమూనాగా మాత్రమే తీసుకొని **బుద్ధవచనం** పేరున ఆయా అంశాలను పాళీమూలంనుండి తెలుగులోకి అనువదింపబడిన పుస్తకమిది. అనువాదం చాలా వరకు యథాతథమే. కొన్ని చోట్ల సంక్షిప్తం చేసి చెప్పడం, కొన్ని చోట్ల భావానువాదం చేయడం, కొన్ని చోట్ల అట్ఠకథల (commentaries) అంశాలను జోడించి చెప్పడం – ఇలా ఈ గ్రంథం ఒక ఆకృతిని పొందినది. మహాసతిపట్ఠానసుత్తాన్ని, ప్రతీత్యసముత్పాదం సుత్తాలను అనువదించలేదు. వాటి స్థానంలో ఆయా పేర్లతో రెండు వ్యాసాలను ప్రక్కప్రక్కనే ఇందులో చేర్చడం జరిగింది. ఆంగ్లగ్రంథంలోని మరి కొన్ని ఇతర అంశాలను కూడ ఈ పుస్తకానికి తీసుకొనలేదు. అలా వదిలివేసిన అంశాలు ధర్మదీపం వెలువరించిన మహాపరిత్తంలో ఉన్నాయి. సల్లసుత్తం, ధనియసుత్తం పదేండ్లనాటి జయమంగళంలో వచ్చినప్పటికీ ఆ రెండు సుత్తాలను మళ్ళీ కొత్తగా మెరుగ్గా అనువదించి ఇందులో చేర్చడం జరిగింది. ఈ బుద్ధవచనం పుస్తకంలో శీర్షికలు వందకు మించి ఉన్నాయి. వైదేహిక, తాలపుటుడు, సంగారవుడు, న్యగ్రోధుడు, చూళమాలుక్యపుత్రుడు, పుక్కుసాతి, వక్కలి, శోణుడు ఇంకా మరికొందరు జ్ఞాపకంలో నిలిచిపోయే వ్యక్తులు ఈ శీర్షికల్లో తారసపడతారు.

ఈ బుద్ధవచనం ధమ్మదాయాదుల చేతికి తెలుగులో ఒక పుస్తకంగా అందడం జరిగిందంటే నూటికి నూరుపాళ్ళు కారకులు శ్రీ చెన్నూరు ఆంజనేయరెడ్డిగారు. అనువదించమని ఆయన చెప్పిన తరువాత చేయకుండా తప్పించుకోవడానికి మనస్సు అంగీకరించదు. ధర్మదీపం ప్రచురణగా దీనిని ముద్రించి వెలువరించిన ఆయనకు ధన్యవాదములు. గతఏడాదిన్నరగా ఈ అనువాదకునికి ఆశ్రయం ఇచ్చి ఆదరిస్తున్న శ్రీ J.V. రమణారెడ్డికి (కీ.శే. S.R.శంకరన్‌గారి శిష్యులు) కూడా ధన్యవాదములు.

# విషయసూచిక

1. పాశరాశి.............................................. 1
2. కఠోర తపస్సులు.................................... 7
3. భయభేరవం........................................ 10
4. తీవ్ర తపస్సులు ...................................... 11
5. ప్రథమ శిష్యులు ..................................... 14
6. అనాత్మలక్షణసుత్తం ................................ 16
7. బహుజనహితం..................................... 18
8. లోకానికి వెలుగు .................................... 20
9. నిర్వాణనగరం....................................... 21
10. మహాతృష్ణాసంక్షయం............................... 22
11. దారువు ................................................ 26
12. ప్రేతాత్మలు ........................................... 28
13. నిధి ..................................................... 32
14. బ్రహ్మయానం ......................................... 34
15. మహాసతిపట్ఠానసుత్తం.............................. 36
16. ప్రతీత్యసముత్పాదం................................. 50
17. సత్త్వుడు ............................................. 52
18. మహారాహులోవాదసుత్తం........................... 53
19. న్యగ్రోధుడు .......................................... 57
20. షడ్వర్గీయ భిక్షువులు.............................. 59
21. నిశ్శబ్దం - 1.......................................... 60
22. నిశ్శబ్దం - 2.......................................... 62
23. నిశ్శబ్దం - 3.......................................... 63
24. నిశ్శబ్దం - 4.......................................... 64
25. తిస్సుడు............................................... 65
26. క్రకచోపమసుత్తం .................................... 67
27. వైదేహిక .............................................. 69

28. మాటలు ........................................ 71
29. వాదులాట ........................................ 73
30. తగువు లేదు ........................................ 74
31. సామాజిక సుస్థిరత ........................................ 75
32. భిక్షుసంఘ ప్రతిష్ఠతకు నియమాలు ........................................ 77
33. సంగాయనం ........................................ 79
34. సంధవం ........................................ 80
35. మహాసారోపమసుత్తం ........................................ 81
36. సంఘాటి ........................................ 83
37. భిక్షుసంఘంలో స్త్రీలకు ప్రవేశం ........................................ 85
38. సేవ ........................................ 88
39. వక్కలి ........................................ 90
40. అస్వస్థులు ........................................ 92
41. నకులపిత ........................................ 93
42. ఆసన్నమృత్యువు ........................................ 95
43. గౌరవం ఎందుకు? ........................................ 97
44. అనాథ పిండికుడు ........................................ 100
45. సింగాలకుడు ........................................ 105
46. ధమ్మస్నానం ........................................ 107
47. సంగారవుడు ........................................ 108
48. జ్యేష్ఠత్వం ........................................ 110
49. మిత్రరూపంలోని అమిత్రులు ........................................ 112
50. తాలపుటుడు ........................................ 115
51. పాటలిగ్రామం ........................................ 117
52. పాటలిపుత్రం ........................................ 119
53. బోర్లించిన కుండ ........................................ 121
54. ఏడు నియమాలు ........................................ 123
55. గుడ్డితాబేలు ........................................ 124
56. సల్లసుత్తం ........................................ 125

57. ధనియుడు ........................................ 132
58. అనమతగ్గసుత్తం ........................................ 142
59. జరాధమ్మం ........................................ 146
60. హత్థక దేవపుత్రుడు ........................................ 147
61. మరణశయ్య ........................................ 149
62. ధమ్మశ్రవణం వృథా కాదు ........................................ 153
63. సుప్రబుద్ధుడు ........................................ 154
64. ఉణ్ణాభుడు ........................................ 156
65. పుక్కుసాతి ........................................ 158
66. సంయోజనములు ........................................ 162
67. అవరభాగీయ సంయోజనములు ........................................ 165
68. సర్వం ........................................ 167
69. వత్సగోత్రుడు ........................................ 168
70. రోహితాశ్వుడు ........................................ 169
71. వృద్ధుడను ........................................ 171
72. వల్మీకం = పుట్ట ........................................ 173
73. అపరిశుద్ధుడు ........................................ 175
74. శోణుడు ........................................ 177
75. ఏది కష్టసాధ్యం? ........................................ 179
76. మర్కటం ........................................ 180
77. సముద్ర గుణాలు ........................................ 182
78. మహాకాశ్యపుడు ........................................ 184
79. మహాగోపాలకుడు ........................................ 186
80. భారం ........................................ 188
81. క్షేముడు, సుమనుడు ........................................ 189
82. అనాస్రవ సంవరం ........................................ 191
83. జటిల తాపసులు ........................................ 192
84. ఆశాభంగం ........................................ 194
85. దాహం ........................................ 195

86. నాగసుత్తం ........................................ 197
87. ఏది ధమ్మం? ........................................ 199
88. బుద్ధభాషితమా? ........................................ 200
89. కాలామసుత్తం ........................................ 201
90. పాము ........................................ 204
91. గుడ్డివాళ్ళు ........................................ 206
92. సమ్మాసంబుద్ధుడు ........................................ 208
93. చతుష్కోటి ........................................ 210
94. నాలుగు వైశారద్యములు ........................................ 212
95. అనుపూర్వ ప్రతిపత్ ........................................ 214
96. చూళమాలుక్యసుత్తం ........................................ 219
97. సీసపవనం ........................................ 222
98. ఓఘతరణం ........................................ 223
99. తెప్ప ........................................ 225
100. సత్యదర్శనం ........................................ 226
101. కేవట్టుడు ........................................ 228
102. నిర్వాణం ........................................ 230
103. మహాపరినిర్వాణం ........................................ 232
 i ఆత్మద్వీపం ........................................ 232
 ii చాపాల చైత్యం ........................................ 233
 iii సూకర మర్దవం ........................................ 235
 iv మహత్తర పుణ్యం ........................................ 237
 v పరినిర్వాణశయ్య ........................................ 238
 vi నిజమైన పూజ ........................................ 238
 vii చైత్యచారిక ........................................ 239
 viii ఆనందుడు ........................................ 239
 ix సుభద్రుడు ........................................ 240
 x చివరి సందేశం ........................................ 243

# పాశరాశి

## (heap of snares)

ఒకానొక సమయం భగవానుడు శ్రావస్తిలో అనాథపిండికుని ఆరామం జేతవనంలో ఉంటున్నప్పుడు ఒక దినం భిక్షకోసం శ్రావస్తి నగరం వెళ్ళినాడు. ఆ సమయంలో చాలా మంది భిక్షువులు ఆనందుని వద్దకు వచ్చి "భగవానుని ముఖతః ధమ్మప్రవచనం విని చాలా నాళ్ళయింది. మళ్ళీ వినే భాగ్యం కలిగించుము" అని ప్రార్థించినారు. "నది ఒడ్డున ఉన్న రమ్యకబ్రాహ్మణుని ఆశ్రమం వెళ్ళి అక్కడ వేచియుండండి. సాయంకాలం అక్కడ మీకు భగవానుని ముఖతః ధమ్మదేశనం వినే అవకాశం కలుగవచ్చు" అన్నాడు ఆనందుడు.

సాయంకాలం భగవానుడు నదిలో స్నానం చేసి ఒడ్డు మీదికి వచ్చి నిలబడియుండగా ఆనందుడు "భగవాన్, దగ్గర్లోనే రమణీయమైన మనోహరమైన ఆశ్రమం ఉన్నది. అక్కడ చాలా మంది భిక్షువులు మీ కోసం వేచియున్నారు. వారియందు అనుకంప చూపుతూ మీరు అక్కడికి వెళ్ళవలసినదిగా నా విన్నపం" అన్నాడు. భగవానుడు తన సమ్మతిని మౌనంగా ప్రకటించి రమ్యకుని ఆశ్రమం వెళ్ళినాడు. అక్కడ అప్పటికే తనకోసం సిద్ధం చేసియున్న ఆసనంలో కూర్చొని "భిక్షువులారా, మీరేదో మాట్లాడుకొనుచుండినారు. నా రాక మీకు అంతరాయం కలిగించలేదుకదా" అని ప్రశ్నించినాడు. "మీ ధమ్మప్రవచనాల మీదనే మేము మాట్లాడుకొనుచుండగా మీరే స్వయంగా ఇక్కడకు రావడం మాకెంతో ఆనందం కలిగించింది" అన్నారు భిక్షువులు.

మంచిది భిక్షువులారా, ఇల్లూ వాకిలి వదలి భిక్షువులైనవాళ్ళు ఒకచోట సమావేశమయితే చేయవలసినవి రెండే రెండు. ధమ్మవిషయాల సంభాషణం లేదా మౌనంగా ఉండడం.

భిక్షువులారా, అన్వేషించడం యత్నించడం అనేది రెండు విధాలు. అవి ఏవనగా ప్రేయస్సు కోసం (pleasures) అన్వేషించడం, శ్రేయస్సు (peace) కోసం అన్వేషించడం అని రెండు విధాలు.

"ఏది మంచిది? అన్వేషించదలచి నేను నిగనిగలాడే నల్లనివెంట్రుకలను చిన్నవయస్సులోనే ముండనం చేసుకొని కాషాయవస్త్రాలు కట్టుకొని ఇల్లును వదలిపెట్టాను. కన్నీళ్ళు పెట్టుకొని ఏడుస్తూ అడ్డుపడిన తలిదండ్రుల వినతులను పట్టించుకొనకుండా విశాల ప్రపంచంలోకి అడుగు వేశాను."

"పరివ్రాజకుడుగా సంచారం చేస్తూ ధ్యానాచార్యుడు ఆళారకాలాముని ఆశ్రమానికి వెళ్ళాను. ఆయన వద్ద ధ్యానంలో శిక్షణ పొందినాను. ఆయన **ఆకించన్యాయతనం** (stage of nothingness) ఎలా సాధించుకోవాలో నాకు శిక్షణ ఇచ్చినారు. అచిరకాలంలోనే నేను ఆ సమాపత్తిని (absorption) సాధించినాను. కానీ 'నా అన్వేషణకు అది ముగింపు' అని నాకు అనిపించలేదు. అన్వేషణ కొనసాగిస్తూ ఉద్రకరామపుత్రుని ఆశ్రమం వెళ్ళాను. ఆయన నాకు **నైవసంజ్ఞానాసంజ్ఞాయతనం** (stage of neither perception nor non-perception) సమాపత్తిని నేర్పినారు. అచిరకాలంలోనే ఈ సమాపత్తిని కూడ నేను సాధించినాను. ఇది ఆకించన్యాయతనం కంటే ఒక మెట్టు పైది. దీనికి మరొక పేరు భవాగ్రం (summit of phenomenal existence). ఈ స్థాయికి చిత్తాన్ని చేర్పించినప్పటికీ అన్వేషణ ముగిసినట్లు నాకనిపించలేదు."

అన్వేషణ కొనసాగించాను. మగధరాజ్యంలోని ఉరువేల చేరాను. ఉరువేలకు సమీపంలో రమణీయ వనప్రదేశం కనిపించింది. ఆ ప్రదేశం ధ్యానానికి అనుకూలంగా తోచింది. ఆ ప్రదేశాన్ని ఆనుకొని స్వచ్ఛజలప్రవాహం కలిగిన నది కూడా ఆ ప్రదేశం అనుకూలతను ఇనుమడింపజేసింది. గోచరగ్రామమూ (భిక్ష లభించే గ్రామం) మరీ దూరం కాని ప్రదేశం. తలపెట్టినది సాధించేవరకు ఆ ప్రదేశం విడిచివెళ్ళరాదని నిశ్చయించి అక్కడ రావిమాను క్రింద కూర్చొన్నాను. అక్కడే నేను సమ్యక్‌సంబోధిని పొందినది.



గంభీరమూ దుర్దర్శమూ దురనుబోధమూ శాంతమూ ప్రణీతమూ అతర్క్యమూ బహుసూక్ష్మమూ అయిన నిర్వాణధమ్మమును సాక్షాత్కరించుకొంటిని. ఇటువంటి అలౌకిక అనుభవం ఒకటి ఉందని ప్రజలు ఊహించలేరు. నమ్మలేరు. చెప్పినా ప్రయోజనం ఉండదు. విషయాసక్తచిత్తులూ విషయాసక్తబద్ధులూ విషయాసక్తముదితులూ అయిన ప్రజలు నిర్వాణధమ్మమును అర్థం చేసుకోలేరు. అయోమయం చెందుతారు. నిర్వాణధమ్మమును ప్రజలకు తెలియజెప్పడం

చాలా కష్టం అవుతుంది. ఏటికి ఎదురీతలాంటిది. ఆయాసం, శ్రమయే అవుతుంది. నిర్వాణసుఖం అనుభవిస్తూ అరణ్యాల్లో జీవితం గడిపివేయడమే ఉత్తమం అనిపించింది. ధమ్మదేశనం పట్ల నిరుత్సాహం ఆవహించింది.

ధమ్మదేశనం పట్ల నాలో కలిగిన నిరుత్సాహాన్ని బ్రహ్మసహాంపతి కనుక్కొని "అయ్యో, ఈ జనాలు నశించిపోతారు!" అని జాలి చెందినాడు. మడచిన చేయిని సాచడానికి, సాచిన చేయిని మడవడానికి ఎంత సమయం పట్టుందో అంత స్వల్పవ్యవధిలోనే బ్రహ్మసహాంపతి బ్రహ్మలోకంలో అంతర్హితుడై నా ముందు ప్రత్యక్షమై ఇలా ప్రార్థించినాడు: "మలిన మానసులు ప్రచారం చేసిన మిథ్యాదృష్టులు (false views) మగధదేశమంతటా వ్యాపించి జనాలను అంధకారంలోనికి నెట్టివేయుచున్నవి. ఆ జనులకు అమృతధామం ప్రవేశ ద్వారాలను తెరువుము. నీవు సాక్షాత్కరించుకొనిన దివ్యధమ్మము విను భాగ్యము ఆ జనులు పొందుదురుగాక!

"పర్వతశిఖరాన నిలిచియున్న దయామయుడు క్రింద భూమి మీద వరదల్లో చిక్కుకొని వెతల పాలవుచున్న జనాన్ని కరుణార్ద్రదృష్టితో ఎలా వీక్షిస్తాడో అలానే నీవున్నూ అంధకారంలో పడిపోయి బ్రతుకుభారాన్ని ఈడుస్తున్న జనులను అనుకంపాదృక్కులతో వీక్షించుము. ధమ్మప్రాసాదాన్ని అధిరోహించిన నీవు జాతి జరా వ్యాధి మరణ శోకములచే కుమిలిపోతున్న జనులకు దారి చూపుము."

"సంగ్రామవిజయీ, లెమ్ము. ధమ్మనాయకా లెమ్ము. ఇక లోకసంచారం చేస్తూ ధమ్మమును బోధించుము. నీ బోధనలు విని మేలు పొందగల యోగ్యజనులు భువియందున్నారు."

బ్రహ్మదేవుని అధ్యేషణచే (request) ప్రేరితుడనైన నేను లోకాన్ని బుద్ధ చక్షువుతో వీక్షించినాను. లోకంలో నానా రకాల వ్యక్తులున్నారు. కొందరి చిత్తాల్లో కల్మషాలు దట్టంగా ఉన్నాయి. కొందరి చిత్తాల్లో పలుచగా ఉన్నాయి. కొందరు సునిశితబుద్ధులుగానూ కొందరు మందబుద్ధులుగానూ ఉన్నారు. పాపకర్మల పట్ల భయం కలిగినవాళ్ళూ ఉన్నారు. భయం లేనివాళ్ళూ ఉన్నారు. తామరకొలనులో కొన్ని పద్మాలు నీటిలోనే మునిగియుంటాయి.

పైకి రాలేవు. కొన్ని పద్మాలు నీటి ఉపరితలం వరకు వచ్చినా నీటిమీదనే తేలియాడుతుంటాయి. కొన్ని పద్మాలు నీటిస్పర్శ తగలనంత ఎత్తుకు వచ్చియుంటాయి. అలానే జనులు కూడ నానా రకాలుగా ఉన్నారు. చిత్తంలో క్లేశాల సందడి పెద్దగా లేని యోగ్యజనులు ధమ్మదేశనం వల్ల నిశ్చయంగా లబ్ధి పొందగలరు" అని తెలుసుకొని బ్రహ్మసహంపతితో "శ్రద్ధావంతులకు అమృతధామం ప్రవేశ ద్వారాలు తెరచుకొనియే ఉన్నాయి. ధమ్మదేశనం ద్వారా వారి దృష్టిని అటు మళ్ళింపజేస్తాను" అన్నాను. తాను వచ్చిన పని అయినందులకు బ్రహ్మదేవుడు ప్రీతి చెంది తథాగతునికి అంజలి ఘటించి ప్రదక్షిణం చేసి అంతర్హితుడైనాడు.

ప్రప్రథమంగా ధమ్మమును ఎవరికి బోధించవలెను? బోధించిన వెంటనే చప్పున గ్రహించగలిగే సమర్థులు ఎవరు? అని చింతన చేశాను. ఆళార కాలాముడు తగినవాడని తోచింది. అలా తోచగానే వనదేవత నా ముందు ప్రత్యక్షమై "భదంతా, వారం దినాల క్రితం ఆళారకాలాముడు కాలధర్మం చెందినాడు" అని తెలియజేసింది. మరి ఇంకెవరున్నారు సమర్థులు? అని చింతన చేసి ఉద్రకరామపుత్రుడనుకొన్నాను. మళ్ళీ వనదేవత ప్రత్యక్షమై "ఉద్రకరామపుత్రుడు గతరాత్రి కాలధర్మం చెందినాడు" అని ప్రకటించింది.

ఆ తరువాత నేను పంచవర్గీయ భిక్షువులను యోగ్యులుగా తలచాను. నేను కఠోరతపస్సులు చేసిన ఆ దినాల్లో వాళ్ళు నాకు అనుచరులుగా సహాయకులుగా ఉంటూ సేవించినారు. ప్రప్రథమ ధమ్మదేశనానికి తగినవారుగా తలచి ఎక్కడున్నారో తెలుసుకోదలచి దివ్యదృష్టిని సారించి చూశాను. వారాణసి సమీపం ఇసిపతనంలో జింకలవనంలో వాళ్ళు ఉండడం గోచరించింది. ఆ తరువాత కొన్నాళ్లు ఉరువేలలోనే కాలం గడిపి వారాణసికి బయలుదేరాను.

దారిలో ఆజీవకశాఖకు చెందిన ఉపకుడు ఎదురయ్యాడు. నన్ను చూడగానే ఆశ్చర్యాన్ని ప్రకటిస్తూ "ప్రసన్నగంభీరవదనంతో బంగారు దేహచ్ఛాయతో మెరిసిపోతున్నావు. నాకంటికి ఆశ్చర్యమానవుడుగా గోచరిస్తున్నావు. పరివ్రాజక శ్రేష్ఠుడవని చూడగానే తెలుస్తున్నది. నీ గురువెవ్వరు?" అని ప్రశ్నించినాడు. "సర్వాన్ని జయించినవాడను. సర్వజ్ఞుడను. అసంగుడను. సర్వత్యాగుడను. తృష్ణను రూపుమాపినవాడను. విముక్తుడను. స్వయంగా జ్ఞానం పొందినవాడను.

నా గురువు ఫలానా అని నీకు ఎలా చెప్పగలను?" అన్నాను. నా సమాధానం విని ఉపకుడు తల పంకిస్తూ "నిజమే కాబోలు" అని పలికి తన దారిన వెళ్లిపోయాడు.

తరువాత నేను వారాణసి వెళ్ళి అక్కడ్నుంచి ఇసిపతనం వెళ్ళాను. జింకలవనం ప్రవేశిస్తున్న నన్ను దూరంనుండే చూసిన పంచవర్గీయ భిక్షువులు "తపోభ్రష్టుడు వస్తున్నాడు. అతనికి మనమేమీ గౌరవమర్యాదలు చూపనక్కరలేదు" అని మాట్లాడుకొన్నారు. వాళ్ళచెంతకు వెళ్లాక "మిత్రమా బాగున్నావా?" అని సరిసమానుణ్ణి పలకరించినట్లుగా నన్ను పలకరించారు. "దేనికోసం కులపుత్రులు ఇల్లువిడిచి అనగారులుగా (homeless) చరిస్తూ బ్రహ్మచర్యం (మార్గపయనం) పాటిస్తారో ఆ బ్రహ్మచర్యలక్ష్యమైనట్టి అనుత్తరధమ్మమును నేను సాక్షాత్కరించుకొంటిని. మీకు ఆ ధమ్మమును బోధిస్తాను. వినండి. విని తరించండి" అని ప్రకటించినాను. తొలుత వాళ్ళు నన్ను, నా మాటలను నమ్మలేదు. "కఠోర తపస్సులప్పుడు సాధించనిదాన్ని భోగజీవిగా మారి సాధించానంటున్నావు. నమ్మడానికి మేము వెర్రివాళ్ళము కాము" అని లెక్కజేయనితనాన్ని ప్రదర్శించినారు. మెల్లమెల్లగా వాళ్ళను దారిలోకి తెచ్చుకొన్నాను.

* * *

భిక్షువులారా, మారుని ఉచ్చులనదగు ఇంద్రియసుఖాలు ఐదున్నాయి. ఏవి ఆ ఐదు? కంటికి గోచరించే ప్రియమైన ఇష్టమైన ఆకర్షణీయమైన మనోహరమైన రూపములు, చెవికి వినిపించే శబ్దములు... ముక్కుకు తెలిసే గంధములు..... నాలుక ఆస్వాదించే రుచులు... కాయానికి సోకే ఆహ్లాదకర స్పర్శలు. భిక్షువులారా, శ్రమణులుగానీ బ్రాహ్మణులుగానీ మరెవరైనాగానీ ఎవరైతే ఈ ఐదు ఇంద్రియసుఖాల్లో తగుల్కొంటారో వీటివల్ల నష్టమేమీ లేదనుకొంటారో వీటిని వదలించుకోవలసిన అవసరం ఏమీ లేదనుకొంటారో వాళ్ళు మారుని ఉచ్చులో పడిపోయి వెతలు చెందవలసినవారే అవుతారు. ఇది ఎలా అంటే వేటగాడు పన్నిన ఉచ్చులో చిక్కుకొన్న జింకలు స్వాతంత్ర్యాన్ని కోల్పోతాయి. వేటగాడు సమీపించినా పారిపోలేని నిస్సహాయస్థితిలో ఉండిపోతాయి. ఇంద్రియసుఖలోలుర విషయమూ ఇంతే. కొన్ని జింకలు ఉచ్చుల్లో చిక్కుకొనవు. అక్కడే సంచరిస్తుంటాయి. కానీ వేటగాడు కనబడగానే అందకుండా పరుగు

తీస్తాయి. అలానే ఏ శ్రమణులైనా బ్రాహ్మణులైనా తగులం లేకుండా విషయసుఖాలు అనుభవించగలిగితే అవి నష్టదాయకములే అని గుర్తించగలిగితే వదిలించుకొని బయటపడే ఉపాయములు తెలిసియుంటే కొంతమేరకు స్వేచ్ఛను సాధించినవారుగా చెప్పవచ్చు. కొన్ని జింకలు వేటగాని కంటికి అసలే కనిపించని భద్రమైన ప్రదేశాల్లో సంచరిస్తాయి. అలాగే ధ్యానాలు సమాపత్తులు సాధించిన శ్రమణులు బ్రాహ్మణులు మారునికి కనిపించనట్టి వారవుతారు.

*(మజ్ఝినికాయం మూలపణ్ణాసనుండి)*

●

---

*Note: జీవరాశుల్లో వేల వేల జాతులు (species) ఈ భూమియందున్నాయి. ఈ జాతులు అంతరించిపోకుండా చూసేందుకు ప్రకృతిలో ఒక ఏర్పాటు ఉన్నది. అదియే జీవరాశుల్లో ప్రకటమయ్యే మైథునవాంఛ. ఇక్కడ పాశరాశిగా చెప్పబడింది ఈ విషయమే అని తోచుచున్నది. రూపాలు శబ్దాలు పరిమళాలు అని విడివిడిగా చెప్పినా తాత్పర్యం అదియే. సుత్తపిటకం ఐదు నికాయాల్లో రెండవ పెద్ద నికాయమైన అంగుత్తరనికాయం తొలిసుత్తంలోనే ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. ఆ సుత్త సారాంశం ఏమిటంటే పురుషుని చిత్తాన్ని స్త్రీ ఆక్రమించినట్లుగా ఈ సృష్టిలో మరింకేదీ ఆక్రమించజాలదు. అలానే స్త్రీ చిత్తాన్ని పురుషుడు ఆక్రమించినట్లుగా మరింకేదీ ఆక్రమించజాలదు. అక్కడి ఒకటిన్నర పేజీ విషయాన్ని ఇక్కడ క్లుప్తంగా చెప్పడం జరిగింది. కనుక ప్రకృతి అనండి మారుడు అనండి పురుషునికి పన్నిన పాశరాశి స్త్రీ. స్త్రీకి పన్నిన పాశరాశి పురుషుడు. ఈ పాశరాశిలో చిక్కుకొన్నవాళ్ళు జాతికి దాసులవుతారు (slaves to species). పాశరాశిలో పడనివాళ్ళు స్వాతంత్ర్యాన్ని అనుభవిస్తారు.*

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Buddha+Vachanam**

* * *